ప్రజాశక్తి

శనివారం 6 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

నీరు లేక ఎండిపోయిన అమరావతి మండలం నరుకుళ్లపాడు చెరువు

ఎండుతున్న చెరువులు తడవని గొంతులు

- గుంటూరు, పల్నాడు జిల్లాలో పెరిగిన నీటి ఎద్దడి
- శాశ్వత ప్రణాళిక లేక తప్పని ఇబ్బందులు
- డెల్టా వాసుల కోసం పులిచింతల నుంచి నీటి విడుదల

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాలుస్తోంది. ఆరునెలలుగా జిల్లాలో తగిన వర్షాల్లేక చెరువులు, కాల్వలు ఎండిపోతున్నాయి. ప్రధానంగా తాగునీటికి గ్రామీణ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పశువులకు కూడా నీటి ఎద్దడి ఎక్కువగా ఉండటంతో పశుపోషకులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒక వైపు పచ్చగడ్డి దొరక్క, కాల్వల్లో నీరు లేక ఎండ తీవ్రతతో పశువులను బయటకు తీసుకువెళ్లడానికి పశు పోషకులు చాలావరకు వెనకంజ వేస్తున్నారు.

పల్నాడు జిల్లాలో 200 గ్రామాల్లో, గుంటూరు జిల్లాలో 100 గ్రామాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంది. గత మూడునెలలుగా విడతల వారీగా సాగర్‌నుంచి చెరువులకు నీరు విడుదల చేసినట్టు అధికారులు చెబుతున్నా అప్పట్లో తగిన పర్యవేక్షణ లేక చెరువులను పూర్తిస్థాయిలో నింపలేకపోయారు. కాల్వ చివరి భూముల్లోని చెరువులు పూర్తిగా ఎండిపోతున్నాయి. చిలకలూరిపేట, వినుకొండ, ప్రత్తిపాడు, తాడికొండ, పెదకరపాడు నియోజకవర్గాల్లో చెరువుల్లో నీరు నిండుకుంటోంది. దీంతో భూగర్భ జలాలు కూడా తగ్గిపోయి ▸ 2లో

సర్పంచ్ భర్త, మరిది కళ్లల్లో కారం కొట్టి దాడి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చికిత్స పొందుతున్న బత్తుల అంజయ్య

రొంపిచర్ల మండలం వి.రెడ్డిపాలెం సర్పంచ్ బత్తుల నాగమ్మ భర్త అంజయ్య, అతని సోదరునిపై శుక్రవారం దాడి జరిగింది. తాము చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకే తనను చంపేందుకు సమీప బంధువైన ఉన్నం శ్రీను, అతని సోదరుడు వెంకట్రావు దాడి చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం మర్రిచెట్టు పాలెంలో సిమెంట్ రోడ్డు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు. తాజాగా గ్రామ అవసరాల దృష్ట్యా హైటెన్షన్ విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయించగా 'మా స్థలంపై విద్యుత్ వైర్లు ఎందుకు లాగారు' అంటూ సర్పంచ్ నాగమ్మ మరిది అయిన బత్తుల చిరంజీవిపై ఉన్నం శ్రీను, ఉన్నం వెంకట్రావు గొడవ పెట్టుకున్నారని, ఇది తెలిసి తాను అక్కడికి వెళ్లానని, దీంతో తామిద్దరి కళ్లల్లో వారు కారం కొట్టి రాళ్ళు, కర్రలతో దాడి చేశారని చెప్పారు. ఉన్నం శ్రీను, వెంకట్రావు నుండి తమకు ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించడంతోపాటు దాడి చేసిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంజయ్య కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. దాడిపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ కెపి రవీంద్రపాల్ చెప్పారు. నిందితులు, బాధితులంతా వైసిపి వారే.

రూ.2 లక్షల హర్యానా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఎన్నికల నేపథ్యంలో హర్యానా నుంచి తక్కువ ధరకు మద్యాన్ని తెచ్చి ఓటర్ల పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచిన రూ.2 లక్షల సరుకును పొన్నూరు ఎస్ఇబి అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు వివరాలను ఎస్ఇబి అదనపు ▸ 2లో

నేడు సత్తెనపల్లిలో చంద్రబాబు రోడ్‌షో

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి ఆర్సీఎం పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు శనివారం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో రోడ్ షోలో పాల్గొననున్నారు. సాయంత్రం 5 గంటలకు పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు నుండి రోడ్డు మార్గం ద్వారా పీసపాడు, రెంటపాళ్ల, పాకాలపాడు మీదుగా.సత్తెనపల్లి కి సాయంత్రం 6 గంటలకు చేరుకుంటారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం సత్తెనపల్లి అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో ఉన్న శ్రీవెంకటేశ్వర గ్రాండ్ కళ్యాణ మంటపానికి చేరుకుంటారు. రాత్రి ఇక్కడే బస చేస్తారని టిడిపి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఇదిలా ఉండగా చంద్రబాబు రోడ్ షో నేపథ్యంలో సత్తెనపల్లి ఆర్సీఎం స్కూల్లో కాంక్రీట్‌తో హెలీప్యాడ్‌ను సిద్ధం చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో బారికెడ్లు ఏర్పాటు చేస్తున్నారు.

రెంటచింతలలో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత

ప్రజాశక్తి - రెంటచింతల : అత్యధిక ఉష్ణోగ్రత నమోదయ్యే ప్రాంతమైన రెంటచింతల మరోసారి నిప్పుల కొలిమిలా మారింది. శుక్రవారం అత్యధిక పగటి ఉష్ణోగ్రత 43.5 డిగ్రీలుగా నమోదైనట్లు జంగమేశ్వరపురం వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ఎండ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసింది. సాయంత్రం 5 గంటల వరకూ వడగాల్పులు వీచాయి. ఎండల తీవ్రత నేపథ్యంలో వ్యవసాయ కూలీలు, నాపరాయి కార్మికులు నానా అవస్థ పడుతున్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ఇంత తీవ్రంగా ఉంటే మేలో ఏ స్థాయిలో ఉంటాయోనని ప్రజలు భయపడుతున్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (శనివారం సాయంత్రం) : 6.26

సహరీ (ఆదివారం ఉదయం) : 4.42

8న పల్నాడుకు సిఎం జగన్ పర్యటన

వినుకొండ ద్వారా జిల్లాలోకి ప్రవేశించనున్న 'మేము సిద్ధం' యాత్రకు

ప్రజాశక్తి - వినుకొండ

విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్

వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ఈనెల 8న పల్నాడు జిల్లాలో ప్రవేశించనున్నట్లు రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి వెల్లడించారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగన్ బస్సు యాత్ర పల్నాడు జిల్లాలో వినుకొండ నియోజకవర్గం నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రకాశం జిల్లా పర్యటన ముగిసిన తదుపరి 8వ తేదీన వినుకొండ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందని, ఘన స్వాగతం ▸ 2లో

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణే లక్ష్యం : పల్నాడు ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడడమే తమ లక్ష్యమని పల్నాడు జిల్లా నూతన ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారమే బాధ్యతలు చేపట్టిన ఆయన జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ స్వేచ్ఛాయుత, పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తామన్నారు. నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తామని, పోలీసు శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎవరైనా దాడులకు, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా బిందుమాధవ్ గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్ఇబి జాయింట్ డైరెక్టర్‌గా, పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గానూ పని చేశారు. అనంతరం ప్రమోషన్‌పై గ్రేహౌండ్స్ ఎస్పీగా వెళ్లి మళ్లీ పల్నాడు ఎస్పీగా నియమితులయ్యారు.

రూ.5.5 లక్షల నగదు, కారు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి గుంటూరు జిల్లాలో నిర్వహించిన తనిఖీల్లో తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.50,300 నగదు, రూ.5,02,800 వివులైన కారు, 28 టీషర్టులు సీజ్ చేశారు. జిల్లాలో ఇప్పటి వరకూ జరిగిన తనిఖీల్లో శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకూ రూ.కోటి 94 లక్షల 71 వేల విలువైన నగదు, ఇతర వస్తువులు సీజ్ చేశారు.

మనవరాలితో అసభ్యంగా పోలీసు తాత సంభాషణ

ఎఎస్ఐపై పోక్సో కేసు

ప్రజాశక్తి - మేడికొండూరు

కీచకుల బారి నుండి కాపాడాల్సిన పోలీసే వేధింపులకు పాల్పడిన ఘటన వెలుగు చూసింది. మనవరాలి వరుసైన బాలికతో అసభ్యంగా మాట్లాడిన ఎఎస్ఐపై పోక్సో కేసు నమోదైంది. దీనిపై మేడికొండూరు పోలీసుల వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం బండ్లమోటు పోలీస్‌స్టేషన్‌లో ఎఎస్ఐగా పని చేస్తున్న ఏలూరి శ్రీనివాసరావు తన అక్క మనవరాలైన బాలికతో శుక్రవారం ఫోన్‌లో అసభ్యంగా మాట్లాడారు. మరుసటి రోజైన శనివారమూ అదే తరహాలో మాట్లాడ్డంతో బాధితురాలు మానసిక వేదన తట్టుకోలేక తల్లిదండ్రులకు వివరించారు. దీంతో వారు శుక్రవారం మేడికొండూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో నిందితుని సోషల్ మీడియా ఖాతనూ పోలీసులు పరిశీలించి అసభ్యంగా మాట్లాడినట్లు ప్రాథమికంగా నిర్ధారించుకుని శ్రీనివాసరావుతోపాటు సమీప బంధువైన మరో మహిళపైనా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

పెన్షన్ అందజేస్తున్న గ్రామపంచాయతి కార్యదర్శి టి.జయప్రకాష్ రావు

జిజిహెచ్‌లో పెన్షన్ అందజేసిన కార్యదర్శి

ప్రజాశక్తి-చేబ్రోలు

గత నెల వరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం గ్రామ వాలంటీర్లు నిర్వహించగా, ఏప్రిల్ మాసంలో ఎన్నికల కోడ్ వలన గ్రామ సచివాలయల్లో సిబ్బంది పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంది. 62 సంవత్సరాలు పైబడినా మహమ్మారి కోవిడ్ వలన అనారోగ్య సమస్యలు వున్నా కానీ తమ గ్రామ ప్రజలకు సేవలందించడంలో శలపాడు గ్రామపంచాయతీ కార్యదర్శి టి.జయప్రకాష్ రావు ముందు వరుసలో ఉంటారు. తమ గ్రామానికి చెందిన మొరంపూడి సామ్రాజ్యం సర్జరీ చేసుకుని ఆసుపత్రిలో ఉన్న సమాచారం తెలియడంతో అయన శుక్రవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆసిఫ్ ఖాన్ తో కలసి గుంటూరు జనరల్ ఆసుపత్రికి వెళ్లి సామ్రాజ్యం కు విడో పెన్షన్ అందజేయడం జరిగిందని అయన తెలిపారు. సామ్రాజ్యం కడుపులో కనితి పెరగటం వలన గత రెండు రోజుల క్రితం గుంటూరు జనరల్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నదని తెలిపారు. పెన్షన్ తన చేతికి ఇవ్వటం వలన ఈ అత్యవసర పరిస్థితులలో ఆర్థికంగా ఉపయోగపడు తుందని ఆమె తమ బంధువులతో సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రిలో సామ్రాజ్యం కు పెన్షన్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఎండలో ఇంత దూరం వచ్చి ఆపద సమయంలో పెన్షన్ ఇచ్చినందుకు పెన్షనర్ సంతోషాన్ని వ్యక్తం చేసింది.

8న పల్నాడుకు సిఎం జగన్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పలికేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. నరసరావుపేట పార్లమెంట్ వైసిపి అభ్యర్థి పోలుబోయిన అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ బస్సు యాత్రకు ప్రజలు స్వచ్ఛదంగా తరలి వచ్చి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుకు ఫారెస్ట్, పర్యావరణ శాఖ అనుమతులు తానొక్కడినే తెచ్చానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పకపోవడం అవివేకం అన్నారు. సిఎం అనుమతి లేకుండా వరికపూడిసెలకు అనుమతులు రాలేదని అన్నారు. రాష్ట్రంలో హైవే రోడ్లు, పర్యావరణం తదితర అంశాలకు సంబంధించి ఆయా శాఖలతో సంబంధాలు కలిగిన వ్యక్తిని, ఆ పనులన్నీ తనకే జగన్మోహన్‌రెడ్డి అప్పగించారని, వరికపూడిసెలకు పర్యావరణ అనుమతులు తాను చెప్పిన తర్వాతే వచ్చాయని రాజ్యసభ సభ్యుల అయోధ్యరామిరెడ్డి అన్నారు. సీఎం అనుమతులు, ఆమోదం లేకుండా ఒక్క అభివృద్ధి పని కూడా జరగదన్నారు. బస్సు యాత్రకు నియోజకవర్గంలోని అన్ని మండలాల శ్రేణులు తరలిరావాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోరారు.

రూ.2 లక్షల హర్యానా మద్యం స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

ఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా అదనపు ఎపి రమణమూర్తి గుంటూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం వివరాలు వెల్లడించారు. పెదనందిపాడు మండలం వరగాని వద్ద పలు ప్రాంతాలకు రవాణాకు సిద్ధంగా ఉంచిన మద్యం నిల్వలను పొన్నూరు ఎస్ఇబి సిఐ ఎం.సుకన్య ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను గుర్తించగా చుండూరు నాగ సురేష్, నూనె ఏడుకొండలును పోలీసులు అరెస్టు చేశారు. గురజాల నాగరాజు, గుమ్మళ్ల కోటేశ్వరరావు పరారవగా వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. హర్యానాలో ఈ మద్యం విలువ రూ.2 లక్షల రెండు వేలుగా పేర్కొన్నారు. వీరి వెనుక ఏ రాజకీయ పార్టీ ఉందనే అంశంపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎల్.రంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బిజెపి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఈ ఐదు సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించిన వైసిపి ప్రజా సమస్యలను పరిష్కరించక పోగా, దేశాన్ని ప్రమాదంలో పడేసే బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తోందని పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) చిలకలూరిపేట మండల స్థాయి పార్టీ సభ్యులు, సానుభూతిపరుల విస్తృత సమావేశం స్థానిక 2వ లైన్ పండరీ పురం లోని ఏలూరు సిద్దయ్యవిజ్ఞాన కేంద్రం లో శుక్రవారం జరిగింది. సమావేశానికి సాతులూరి లూథర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతిపక్ష టిడిపి,జనసేన ప్రత్యక్షంగా బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో రాష్ట్రాన్ని ఇంకా పాతాళానికి నెడుతున్నారని అన్నారు.

వైసిపి మళ్లీ నవరత్నాలను అమలు పరుస్తామని చెబుతుంటే, టిడిపి,జన సేన ,బిజెపి కూటమి వారు మాత్రం నవరత్నాలకు కొద్దిపాటి చేర్పులు మార్పులు చేసి సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెబుతున్నారే తప్ప ప్రజా సమస్యలను ఎక్కడ తీరుస్తామని చెప్పడం లేదన్నారు. అందుకనే రాష్ట్రంలో వైసిపి, కూటమి అభ్యర్థులను ఓడించాలని ఇండియా వేదిక అభ్యర్థులను, వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. దేశ, రాష్ట్ర ఎన్నికలలో సిపిఎం వైఖరిని తెలియజేసే క్రమంలో ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో పార్టీ శ్రేణులు అవలం బించాల్సిన విధి విధానాల గురించి తెలియజేశారు. కేంద్రంలో ఎన్‌డిఎ పది సంవత్సరాలు పాలన సాగించి ఆర్‌ఎస్ ఎస్ భావజాలాన్ని పూర్తిస్థా యిలో అమలు చేసిందన్నారు. అందులో భాగంగా ముస్లింలు, క్రిస్టి యన్స్ పై దాడి సిఎఎ, ఎన్ఆర్‌సి లాంటి చట్టాన్ని తీసుకురావడం, జమ్మూ కాశ్మీర్ సమస్య, రామ మందిరం సమస్యలు తీసుకువచ్చి వాటితో ఓట్లు సాధించలేమని తెలుసుకొని.. మూడోసారి అధికారంలోకి రావడానికి చివరికి శ్రీకృష్ణుడు జన్మ స్థానం అంశాన్ని కొత్తగా తెరపైకి తీసుకొచ్చిం దన్నారు. ఇండియా వేదిక ఏర్పడిన సందర్భంలో ఓటమి భయము పట్టుకొని ఎన్డిఎ దాని మిత్ర పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసిన విషయాన్ని ప్రస్తా వించారు. ఇండియా వేదికను దెబ్బతీసే క్రమంలో అనేక రాష్ట్రాల్లో ప్రముఖ నాయకులపై, ముఖ్య మంత్రులపై అక్రమ కేసులు ఇడి, సిబిఐలతో పెట్టించి జైల్లో పెట్టించిం దన్నారు. బిజెపి చేస్తున్న దుర్మార్గ పాలన గురించి ప్రజలకు వివరించి, మన ఓట్లు చీలకుండా ఇండియా వేదికకు పడేలా చూసు కోవాలన్నారు.

ఇప్పటికీ కూడా బిజెపి విధానం 400 సీట్లు గెలుస్తాం అంటున్నారే కానీ దేశ సమస్యలు కార్మికులు, రైతాంగం, ప్రభుత్వ సంస్థల ప్రైవే టీకరణ, ఆంధ్ర ప్రదేశ్ కి ప్రత్యేక హోదా, నిరుద్యోగం గురించి ఎక్కడా చెప్పడం లేదన్నారు. కేవలం అధికారం కోసమే కేంద్రానికి వైసిపి మద్దతు ఇస్తోందని విమర్శించారు. పల్నాడు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లా డుతూ ఇటీవల చిలకలూరిపేటలో జరిగిన బిజెపి,టిడిపి,జనసేన పార్టీల భాగ స్వామ్యంతో చిలకలూరిపేటలో జరిగిన సభలో మోడీ మాట్లాడిన మాటలను ప్రస్తా వించారు. ఎన్డిఎకి 400 సీట్లు ఎట్లా వస్తాయో మోడీ చెప్పాలన్నారు. పోయిన సారి జరిగిన ఎన్నికల్లో 300 సీట్లు సాధిం చిన ఈ ప్రభుత్వం ప్రస్తుతం 110 స్థానా లకు టిక్కెట్లు పాత వారికి ఇవ్వకుండా పక్కన పెట్టిందని, 100 స్థానాల్లో బిజెపికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు చెబితే మిగిలేది 100 స్థానాలే నన్నారు. ఇక 'వై నాట్ 175 'అంటున్న జగన్ పాత వారికి 60 మందికి సీట్లు మార్చారని గతంలో టిడిపికి వచ్చిన 23 స్థానాలు కలుపుకుంటే 83 స్థానాలు ఓడిపోతాయని ఆయనకే అర్థమైందని అన్నారు. ఇటువంటి మోసపూరితమైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, తెలుగుదేశం, జనసేన పార్టీల మాటలు నమ్మవద్దని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇండియా వేదికను గెలిపించే విధంగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ కమిటీ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండియా వేదిక అభ్య ర్థులను గెలిపించేలా ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. ఈనెల 13వ తేదీన జరుగు తుమ్మలపాలెం అమరవీరుల సభను, 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని జయప్రదం చేయా లన్నారు. సమావేశంలో టి.ప్రతాపరెడ్డి, బొల్లు శంకర్రావు, పి.శ్రీనివాసరావు, సాతు లూరి బాబు, పి.భారతి, శివపార్వతి పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా చనిపోయిన వారిక సంతాపం తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ, చిత్రంలో ఏపూరి గోపాలరావు తదితరులు

ప్రజలను విడగొట్టి పాలించడం తగదు : పెమ్మసాని

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ప్రజలను రాజకీయంగా కులాలవారీగా విడగొట్టి చూసిన వ్యక్తి సిఎం జగన్ వంటి నాయకులు ఎవ్వరూ లేరని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వట్టిచెరుకూరు మండలంలో గల ముట్లూరు గ్రామంలో డాక్టర్ పెమ్మసాని రోడ్ షో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను కలుసుకుంటూ, స్థానిక సమస్యలతో పాటు ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోడ్ షో ముగింపు ప్రసంగంలో పెమ్మసాని మాట్లాడుతూ ప్రజలను ఒక పార్టీకి, ఒక సామాజిక వర్గానికి కట్టేయగల ఏకైక నాయకుడు జగన్ తప్ప మరెవ్వరూ లేరన్నారు. చంద్రబాబు కూడా జగన్ లాగా ఓట్ల రాజకీయం చేయాలనుకుంటే టిడిపి హయాంలో ఇన్ని కార్పొరేషన్లు, ఉద్యోగ అవకాశాలు, విదేశీ విద్యలకు లక్షలాది రూపాయల రుణాలు అందించేవాడు కాదన్నారు. టిడిపి,వైసిపి పాలనను ప్రజలు బేరిజు వేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ప్రత్తిపాటి నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వ హించడంలో భాగంగా శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.శ్రీకర్ ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రత్తిపాడు, గొట్టిపాడు, గనికపూడి గ్రామములలో గల సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రంలను డీఎస్పీ , తహశీల్దార్, ఇతర సిబ్బందితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలతో సమావేశాలు నిర్వహించి శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని అర్ఒ చెప్పారు. 85 ఏళ్ల వయస్సు వారికి, పిడబ్ల్యుడి ఓటర్లకు హోమ్ వోటింగ్ అవకాశం ఉన్న విష యమై వివరించారు.

ఎండుతున్న చెరువులు - తడవని గొంతులు

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లోని బోర్లు కూడా పనిచేయడం లేదు.

మరోవైపు నాగార్జునసాగర్, పులిచింతల జలాశయాల్లోనీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోయాయి. గత నాలుగు నెలల్లో పులిచింతలలో పూర్తిగా నిల్వలు పూర్తి స్థాయిలో అడుగింటిపోయే ప్రమాదం నెలకొంది. ప్రధానంగా డెల్టా పరిధిలో 13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు, దాదాపు 400 గ్రామాల్లో తాగునీటి అవసరాలకు ఉపయోగపడే పులిచింతల జలాశయంలో గరిష్టనీటి నిల్వ 45.77 టీఎంసీలు కాగా శుక్రవారం రాత్రి కేవలం 3.69 టీఎంసీలకు నిల్వ పడిపోయింది. గతేడాది ఇదే రోజుల్లో పులిచింతలలో నీటి నిల్వ 24 టీఎంసీలుంది. నాగార్జున సాగర్‌లో గరిష్ట నీటినిల్వ సామర్థ్యం 312.01 టీఎంసీలు కాగా ప్రస్తుతం 134.92 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. మొత్తంగా ప్రధాన జలాశయాల్లో కనీస నీటి నిల్వలు లేకుండాపోతున్నాయి. పులిచింతలలో నీటి నిల్వలు రోజురోజుకు తగ్గిపోయి అడుగంటే పరిస్థితి నెలకొంది.

పులిచింతలలో నీటినిల్వ బాగా తగ్గిపోవడం వల్ల ప్రకాశం బ్యారేజి వద్ద కూడా నీటి నిల్వ గణనీయంగా తగ్గిపోయింది. ప్రకాశం బ్యారేజి గరిష్టనీటి నిల్వ 3.08 టీఎంసీలుగా ప్రకాశం బ్యారేజి వద్ద కనీవిని ఎరగని రీతిలోనీటి నిల్వ కేవలం 1.42 టీఎంసీలకు తగ్గిపోవడం వల్ల ఉమ్మడి కృష్ణా, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాలోని పలు గ్రామాలకు నీటి ఎద్దడి ఏర్పడింది. ప్రతిఏటా మేనెలలో నీటిఎద్దడి వస్తుందని, కానీ ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో సమస్య తీవ్రరూపం దాలుస్తుందని అధికారులు ప్రభుత్వానికి విన్నవించారు. దీంతో ప్రభుత్వం స్పందించింది. పులిచింతల నుంచి శుక్రవారం 4300 క్యూసెక్కులను ప్రకాశం బ్యారేజికి విడుదల చేశారు.

నాగార్జునసాగర్ కుడికాల్వకు 8న నీటి విడుదల

వేసవిలో ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం నాగార్జున సాగర్ కుడి కాల్వకు ఈనెల 8వ తేదీన నీరు విడుదల చేయాలని నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాల్వ ద్వారా 5500 క్యూసెక్కుల నీరు ఈనెల 18వ తేదీవరకు విడుదల చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కుడికాల్వ పరిధిలోని గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల పరిధిలోని అధికారులు అందరూ తమ పరిధిలో 461 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు తాగునీరు నింపుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజి నుంచి శనివారం డెల్టాపరిధిలోని చెరువులకు నీటి విడుదల చేయనున్నట్టు అధికారులు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో కాంట్రాక్టు కార్మికుడు మృతి

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల మండలం తాళ్ళపల్లి పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌లో కాంట్రాక్టు కార్మికుడుగా పనిచేస్తున్న శీలం శ్రీను (50) విద్యుత్‌షాక్‌తో శుక్రవారం మృతి చెందాడు. శ్రీను తమ ఇంటికి సమీపంలోని పొలంవైపు వెళుతూ కాలుజారి వ్యవసాయబోరుపై పడ్డాడు. బోరు మోటా రుకు విద్యుత్ సరఫరా జరుగుతుండటంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయాడు. శ్రీనుకు భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఆడపిల్లలకు వివాహాలు జరి గాయి. ఇంట్లో శ్రీను, భార్య జయలక్ష్మి ఉంటున్నారు. శ్రీను మృతితో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ సిఐటియు యూనియన్‌లో చురు కగా పనిచేసే శ్రీను మృతిపై కార్మికులు సంతాపం వ్యక్తం చేశారు. సిఐటియు పల్నాడు డివిజన్ నాయ కులు బండ్ల మహేష్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి శ్రీను మృత దేహాన్ని సందర్శించారు. అతని బంధువులను ఓదార్చారు.

మాచర్ల నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అనుచరులతో కలసి ఆసు పత్రికి వచ్చి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు. శ్రీను మృతదేహానికి పోస్టు మార్టం అనంతరం శ్రీను మృతదేహాన్ని అతని బంధు వులకు అప్పగించారు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సానుభూతి తెలిపిన వారిలో సిఐటియు నాయకులు సురేష్, వెంకటరత్నం, పవర్‌గ్రిడ్ యూనియన్ సిఐటియు నాయకులు , టిడిపి నాయకులు గుండాల శ్రీను, ఎం.వెంకట్రామిరెడ్డి ఉన్నారు.

కార్మికుడు శ్రీను కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు బండ్ల మహేష్

కార్మికుడు శ్రీను మృతదేహాన్ని వద్ద జూలకంటి బ్రహ్మారెడ్డి

అదుపు తప్పిన బస్సు .. ఒకరు మృతి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

అతివేగం కారణంగా బస్సు అదుపు తప్పి ఒకరు మృతి చెందిన సంఘటన ప్రత్తిపాడులో చోటుచేసుకుంది. ఎస్ఐ వి. సోమేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు ఐటిసి నుండి యడ్లపాడు స్పైసెస్ పార్క్ కు 12 మంది ఉద్యోగస్తులతో వెళుతున్న బస్సు ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం పరిధిలోని ఎన్ హెచ్ 16 పైకి చేరుకునే సరికి డ్రైవర్ కుంభ ప్రభు దాసు అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడుపుతూ హైవే పక్కన ఉన్న ఐరన్ ఫెన్సింగ్‌ను ఢీ కొట్టాడు. దీంతో అదుపుతప్పిన బస్సు, హై వే కు , సర్వీస్ రోడ్డుకు మధ్యలో ఉన్న రెయిన్ వాటర్ డ్రైనేజీ కాలవ లోకి దూసుకెళ్లింది. బస్సులో వెనుక సీటులో కూర్చున్న గుంటూరు రూరల్ మండలం నల్లపాడుకు చెందిన కరణం శేషసాయి కుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెం దాడు. మిగిలిన వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు మగవారికి స్వల్ప గాయలయ్యాయి మృతుడి తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు: యడ్లపాడులో గంపలో కూరగాయలు అమ్ముకుంటూ జీవించే మామిళ్ళ సావిత్రమ్మ (85) గురువారం సాయంత్రం మృతి చెందింది. ఆమె భర్త చనిపోయాడు. సంతానం లేరు. ఎంతో ఆత్మా భిమానంతో ఎవరి దగ్గర చేయి చాప కుండా జీవించింది. ఆర్టీసీ బస్టాం డ్‌లోనే ఉండేది. అక్కడే చనిపోయింది. మృతి వార్తను స్థాని కులు ప్రత్తిపాడులో ఉన్న సావిత్రమ్మ బంధువులకు ఈ సమాచారం అం దించారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వ హించారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళు లర్పించారు. అనంతరం అమరావతి బస్సు పాయింట్‌లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్ మాట్లాడారు. రిజర్వేషన్లను దళితులకు తూచా తప్పకుండా అమలు పరచడం ద్వారా అంబేద్కర్ ఆశయ సాధన అయిన సమ సమాజ స్థాపనకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ అని కొనియాడారు.

ప్రజాశక్తి -కారంపూడి : పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి వేడుకల కార్యక్రమాన్ని టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు చిరుమామిళ్ల. మధు బాబు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి హక్కుల కోసం, మహిళా సాధికారత కోసం కృషి చేసిన మహానుభావుడు జగ్జీవన్ అని కొనియాడారు.

రేషన్ డీలర్ పై కేసు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు: ప్రత్తిపాడు మండల పరిధిలోని పార్వతీపురంలో రేషన్ డీలర్ సత్రపు నాగరత్తయ్యపై కేసు నమోదు చేసినట్లు ప్రత్తిపాడు ఎస్ఐ వి.సోమేశ్వరరావు తెలిపారు.ప్రత్తిపాడు సిఎస్ డిటి పద్మజ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి సంయు క్తంగా నిర్వహించిన తనిఖీలలో భాగంగా పార్వతీపురంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణం (0736032)లో ఉండాల్సిన వాటి కంటే బియ్యం 4,145 కిలోలు, పంచదార 200 కిలోలు, కందిపప్పు 100 కిలోలు తక్కువగా ఉన్నట్లు నిర్ధారించారు. రేషన్ పంపిణిలో డీలర్ అవకతవకలకు పాల్పడి నట్లు ప్రత్తిపాడు సిఎస్ డిటి పద్మజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి : కమలాపురం

O.S.No. 133/2022

కదిరి బాలకుళాయిరెడ్డి, తండ్రి కె.గంగిరెడ్డి, వయస్సు 61 సం॥లు, హిందుకులం, నివాసం, డోర్‌నెం.6/174-బి, యర్రగుంట్ల గ్రామం, మరియు మండలం, కడప, వైఎస్ఆర్ జిల్లా. ...వాది

వర్సెస్

కదిరి చిన్నకుళాయి రెడ్డి, తండ్రి కె.గంగిరెడ్డి, వయస్సు 65 సం॥లు, హిందుకులం, నివాసం, గుంటూరు టౌన్ & గుంటూరు జిల్లా. ...ప్రతివాది నెం.4

4వ ప్రతివాదికి సమను

పై కనీన వాది పై కేసులో కనీన షెడ్యూలు ఆస్తులలో 1/6వ వంతు భాగం కొడుకు మీ పైన, మరియు ఇతరుల పైన భాగపరిష్కార దావాను దాఖలు చేసినారు. కావున పై కేసులో మీరు హాజరు అగుటకు తేది 15.04.2024న ఉదయం 10.30 గంటలకు పై కనీన కోర్టులో మీరు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి అభ్యం తరములు తెలుపుకొనవలయును. మీరు హాజరు కాని పక్షం లో మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూల కంగా తెలియజేయుచున్నాము.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
ఎమ్.సుధాకర్ బాబ్జీ
అడ్వకేట్, కడప

పొలం డాక్యుమెంట్ పోయినది

గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, డోకిపర్రు గ్రామానికి చెందిన గట్టు నాగేశ్వరరావు తండ్రి హనుమయ్యకు చెందిన పొలం డాక్యుమెంట్ పోయినది. మంగళగిరిపాడు గ్రామపంచాయతీ శివారు తురకపాలెం రెవెన్యూ పరిధిలోని పొలం సర్వే నెంబరు 29/ఏ లోని 0.40 సెంట్లు పొలానికి చెందిన డాక్యుమెంట్ పోయినది. ఈ ఏడాది ఫిబ్రవరి 10వ తారీకు డోకిపర్రు నుండి ఆటోలో పేరేచర్ల కి వెళు తుండగా మార్గ మధ్యలో జారీ పడిపోయింది. దొరికిన వారు కింది అడ్రస్ లో సంప్రదించగలరు.

గట్టు నాగమ్మ,
భర్త నాగేశ్వరరావు,
డోకిపర్రు గ్రామము,
సెల్ నెంబర్:6301564156

Suit summons
IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S No: 1413 / 2019

Between:
Canara Bank Main Branch Brodipet, Guntur Rep.by its Manager .....Plaintiff
And
Chirla Venkata Satya Narayana Reddy & Another ....Defendants

To,
D-1: Chirla Venkata Satyanarayana Reddy, S/o. Rami Reddy, R/o. Door No.3-14-22, Jupudi Enclave, Axis Bank Complex, 1 lane, Pattabhipuram, Guntur,
D-2: Malle Dinesh, S/o.Venkateswara Rao, R/o. Door No.26-8-72, Pasupuleti Vari Street, Nagarampalem, Guntur.

పై నెంబరు దావాను వాది ఐన బ్యాంకు వారు తమ లోను బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసియున్నారు. అందుపై మీకు అనేక పర్యాయములు సమన్లు (కోర్టు నోటీసులు) పంపినను బుద్ధిపూర్వకంగా తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయమని పై దావాను ది:18-04-2024కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:18-04-2024

దేశిరాజు వెంకట సాయి నాథ్,
వాది తరపు అడ్వకేట్, బ్రాడీపేట,
గుంటూరు, సెల్: 9440181424

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టులో
ఓ.యస్.నెం348/2020

Between:
Sri.Shaik Ibrahim ...Plaintiff
Vs
Smt.Shaik Mohammad Ashrifun &12 others. ..Defendants

To,
11వ ప్రతివాది:
Sri Shaik Basheer Ahmmad, S/o Mohammad Gouse, Musilm, aged about 59 years, R/o Door No.12/150, Kothapet, Chirala Town&Mandal, Bapatla District(Old Prakasam District)
13వ ప్రతివాది:
Sri Shaik Ahmmad Sharif, S/o Mohammad Gouse, Musilm, aged about 48 years, R/o Door No.14-42, Namburu VIllage&post, Pedakakani Mandal, Guntur District

పై నెంబరు ఓ.యస్ నెం.348/2020 దావాలో 11వ మరియు 13వ ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు/సమన్లు పంపిననూ మీకు ముట్టక/మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు/సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 03-05-2024వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.03-05-2024న ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరుపు లాయరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది:03-05-2024

ఇట్లు
రావిపాటి వెంకటేశ్వర రావు,
వాది తరపు న్యాయవాది, చిలకలూరిపేట.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
-1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె.
-బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 496.18 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు :డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Mahesh-Cell : 80088 12798

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి : కమలాపురం

I.A.No. 512/2022
O.S.No. 133/2022

కదిరి బాలకుళాయిరెడ్డి, తండ్రి కె.గంగిరెడ్డి, వయస్సు 61 సం॥లు, హిందుకులం, నివాసం, డోర్‌నెం.6/174-బి, యర్రగుంట్ల గ్రామం, మరియు మండలం, కడప, వైఎస్ఆర్ జిల్లా. ...పిటీషనరు/వాది

వర్సెస్

కదిరి చిన్నకుళాయి రెడ్డి, తండ్రి కె.గంగిరెడ్డి, వయస్సు 65 సం॥లు, హిందుకులం, నివాసం, గుంటూరు టౌన్ & గుంటూరు జిల్లా. ...రెస్పాండెంట్/ప్రతివాది నెం.4

4వ రెస్పాండెంట్/ప్రతివాదికి నోటీసు

పై కనీన పిటీషనరు/వాది పై కేసులో కనీన షెడ్యూలు ఆస్తులలో 1/6వ వంతు భాగం కొడుకు మీ పైన, మరియు ఇతరుల పైన భాగపరిష్కార దావాను దాఖలు చేసినారు. కావున పై కేసులో మీరు హాజరు అగుటకు తేది 15.04.2024న ఉదయం 10.30 గంటలకు పై కనీన కోర్టులో మీరు స్వయంగా గాని, అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలయును. మీరు హాజరు కాని పక్షంలో మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకంగా తెలియజేయుచున్నాము.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
ఎమ్.సుధాకర్ బాబ్జీ
అడ్వకేట్, కడప

Court Notice
IN THE COURT OF THE HON'BLE IV ADDL.SENIOR CIVIL.JUDGE::GUNTUR
I.A No: 539/ 2023 and O.S.No: 191 /2023

Between:
Tarigopula Rajani ...Plaintiff
AND
Annapareddy Nagi Reddy. ...Defendant

To,
Annapareddy Nagi Reddy, S/o.Annapureddy Sambi Reddy, R/o. Pathamallaipalem(Vil), Prathipadu(Md), Guntur Dist., now residing at Flat No:5B, 5 th floor, K.R.Villas, Vidya Nagar Extension, Guntur (City&Dt.)-522007

పై నెంబరు దావాలో ప్రతివాది మరియు సదరు దావాలోని I.A No: 539/2023లో రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు /నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:16-04-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:16-04-2024

యస్.మార్కండేయులు,
కె.శ్రీనివాస రావు,
పిటీషనర్/ వాది తరపు అడ్వకేట్స్,
గుంటూరు,సెల్: 94401 01307

నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో
ఓ.యస్.నెం.22/2021

బిట్వీన్:
జాగర్లమూడి నాగవర్దని ...వాది
అండ్
పుల్లాపంతుల సోమేశ్వరరావు అండ్ వగైరాలు ...ప్రతివాదులు

టు
డి2: పుల్లాపంతుల శ్రీనివాసరాజారావు తండ్రి రామకృష్ణారావు, వయస్సు 62 సం॥లు, నివాసము ప్లాటు నెం.2ఎ, రాగసుధ రెసిడెన్సీ, 2వ లైను, పండరీపురం, గుంటూరు, సెల్:9949928215
డి3: పుల్లాపంతుల వెంకటరమణమూర్తి తండ్రి రామకృష్ణారావు, వయస్సు 58 సం॥లు, నివాసము ప్లాటు నెం.1-బి, డోర్ నెం.5-72-57, రాగసుధ రెసిడెన్సీ, 2వ లైను, పండరీపురం, గుంటూరు, సెల్:9949928215

పై నెంబరు గల దావాలో శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది.08-05-2024వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం 10-30 ని॥లకు స్వయముగా లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో మీ పై పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయ డమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)
వాయిదా తేది:08-05-2024

శ్రీ పి.వి.నరసింహా శాస్త్రి,
అడ్వకేట్, వాది తరపు న్యాయవాది,
సత్తెనపల్లి, సెల్:9030104944

In the court of the Hon'ble VIII Addl. District Judge, Vijayawada
I.A. No. 311/2023 in O.S.No. 349/2015

Between
Paruchuri Mohan Krishna .... Plaintiff
and
Krapa Kumar Prasad and others ..... **Defendants**

3rd Defendent :
Krapa Kranthi @ Kranthi Kumari W/o Late Kumar Prasad D/o C.a. Samatha Rao, Hindu, 61 years, House Wife, D.No. 1-17-56, Nawabpet, Nellur Town, Nellur District. .... Defendent 3
6th Respondent :
Smt. Kakumanu Gayatri, W/o Srinivasa Rao, Hindu, aged about 55 years, R/o Gujanagulla, 1st Lane, Guntur Dist. .... Defendent 6
7th Respondent :
Smt Bethapudi Seshu Kumari, W/o Krishna Rao, Hindu, aged 53 years, R/o Sivalayam bazar, Pedakakani, Guntur District. .... Defendent 7

పై నెంబరు ఐ.ఎ.లో పైన చెప్పబడిన డిఫెండెంట్-3, డిఫెండెంట్6, డిఫెండెంట్7లు హాజరు నిమిత్తం ది.15-4-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరందరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు వున్నచో తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షము నందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

విజయవాడ.
తేది : 6-4-2024

ఎం.వి.వెంకటేశ్వరరావు,
డిఫెండెంట్ తరపున అడ్వకేట్,
సెల్ : 9391626297.

వేసవిలోనూ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కార్పొరేట్ కళాశాలలు వేసవిలో సైతం నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్ ఖండించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. గతనెల 29 నుండి జూనియర్ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించినా పల్నాడు జిల్లాలోని ప్రైవేటు జూనియర్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇంటర్ విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్ మొదటి ఏడాది పూర్తయిన విద్యార్థులకు రెండో ఏడాది తరగతులు నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణం ఆ తరగతులను నిలిపేయాలని, లేకుంటే ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.

చిన్నారి మృతిపై సమగ్ర విచారణ, నివేదికకు రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఆదేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా కారంపూడి మండలం పేటసన్నెగండ్లకు చెందిన 18 నెలల చిన్నారి ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి తమకు నివేదించాలని అధికారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యురాలు బత్తుల పద్మావతి శుక్రవారం ఆదేశించారు. ఎవ్వరికైనా పిల్లలు పెంపకం, చదువు, రక్షణ, సంరక్షణ విషయంలో ఇబ్బందికర పరిస్థితులుంటే స్థానికంగా ఉన్న సచివాలయం సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది లేదా జిల్లా స్థాయిలో బాలలుతో పనిచేస్తున్న సిబ్బందికి సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. పేటసన్నెగండ్ల ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి కేసు నమోదు చేశారు. బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

13న వినుకొండలో 'బీసీ గర్జన'

ప్రజాశక్తి - వినుకొండ : పట్టణంలో ఈనెల 13న బీసీ గర్జన జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తెలిపారు. ఈ మేరకు పోస్టర్‌ను స్థానిక వైసిపి కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌తో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. 13న సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ ఉంటుందని, రాష్ట్ర బీసీ నాయకులు హాజరవుతారని, నియోజకవర్గంలోని ఐదు మండలాల శ్రేణులు తరలిరావాలని కోరారు.

జిలానీని కలిసిన అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానితో కూటమి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు శుక్రవారం భేటి అయ్యారు. ఇటీవల కొన్ని సామాజిక మాధ్యమాల్లో డాక్టర్ చదలవాడకు దూరంగా జనసేన నేత జిలాని అంటూ వచ్చిన వార్తలను ఖండించాఉ. కొన్ని రోజులుగా స్థానికంగా లేకపోవడంతో అరవిందబాబును కలవలేకపోయానని జిలాని చెప్పారు. ఆయన విజయానికి పూర్తిగా కృషి చేస్తామని అన్నారు. ప్రజలకు తామంతా నిత్యం అందుబాటులోటుంటామన్నారు. సమావేశంలో షబ్బీర్, ఆయుబ్, టిడిపి లీగల్ సెల్ నాయకులు చెన్నుపాటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రేపటి నుండి జాయతీస్థాయి నాటకోత్సవాలు

కొండవీటి కళాపరిషత్, పుచ్చలపల్లి సుందరయ్య నాటకోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహణ - 7, 8 తేదీల్లో లింగారావుపాలెంలో.. 9, 10 తేదీల్లో యడ్లపాడులో ప్రదర్శనలు

ప్రజాశక్తి - యడ్లపాడు

కొండవీటి కళాపరిషత్, పుచ్చలపల్లి సుందరయ్య నాటకోత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్త జాతీయ స్థాయి నాటకోత్సవాలు 7, 8, 9, 10 తేదీల్లో నాలుగు రోజులపాటు నిర్వహించన్నుట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 7, 8 తేదీల్లో మండలంలోని లింగారావుపాలెంలో జెడ్‌పి పాఠశాల ప్రాంగణంలో, 9, 10 తేదీల్లో మండల కేంద్రమైన యడ్లపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళా ప్రాంగణంలో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

ప్రదర్శనల వివరాలు

లింగారావుపాలెంలో 7వ తేదీ ఆదివారం రాత్రి 8.30 గంటలకు తొలి ప్రదర్శనగా మణికంఠ ఆర్ట్స్ పిఠాపురం వారి 'కొత్తతరం కొడుకులు' నాటిక, రెండో ప్రదర్శనగా తెలుగు కళాసమితి విశాఖపట్నం వారి 'నిశ్శబ్దమా.. నీ ఖరీదెంత' నాటిక, మూడో ప్రదర్శనగా అమరావతి ఆర్ట్స్ గుంటూరు వారి 'అమృత హస్తం' నాటిక ప్రదర్శనలుంటాయి. రెండోవ రోజైన 8వ తేదీ సోమవారం రాత్రి తొలి ప్రదర్శనగా శ్రీ కరణం మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారి 'నాలోన నీవే' నాటిక, రెండో ప్రదర్శనగా పండు క్రియేషన్స్ కొప్పోలు వారి 'పక్కింటి మొగుడు' నాటిక, మూడో ప్రదర్శనగా టి.కృష్ణ మెమోరియల్ ఆర్ట్ థియేటర్ మిట్టపాలెం వారి 'ప్రేమించే వయసేనా?' నాటిక ప్రదర్శనలుంటాయి.

యడ్లపాడులో మూడో రోజైన 9వ తేదీ మంగళవారం రాత్రి తొలి ప్రదర్శనగా అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి 'ఇంద్ర ప్రస్థం' నాటిక, రెండో ప్రదర్శనగా మైత్రి కళానియలం విజయవాడ వారి 'బంధం' నాటిక, మూడో ప్రదర్శనగా వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు వారి 'రాత' నాటిక ఉంటాయి. నాలుగో రోజైన 10వ తేదీ బుధవారం రాత్రి తొలి ప్రదర్శనగా ఆరాధన అకాడమి గుంటూరు వారి 'క్షేత్రం' నాటిక, రెండో ప్రదర్శనగా ఉషోదయ కళానికేతన్ కంట్రపాడు వారి 'విముక్తి' నాటిక, మూడో ప్రదర్శనగా కళాంజలి హైదరాబాద్ వారి 'రైతే రాజు' నాటిక ప్రదర్శనలు ఉంటాయి.

యడ్లపాడులోని కళావేదిక

ఎలక్షన్ సెల్ ఏర్పాటు నిబంధనలకు విరుద్ధం : యుటిఎఫ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఎన్నికల విధులు, ఎంక్వయిరీల పేరుతో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ఎలక్షన్ స్పెషల్ సెల్ ఏర్పాటుపై ఉపాధ్యాయులతోపాటు ఇతరుల నుండీ పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ పేర్కొంది. ఈ మేకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేసింది. ఎన్నికల కోడ్ ప్రారంభమయ్యాక ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం ద్వారా జీతం జీతాలు పొందుతున్న ప్రతిఒక్కరూ ఎన్నికల కమిషన్ పరిధిలోకి వస్తారని, ఆయా శాఖల ఉద్యోగులందరూ కలెక్టర్ ఆదేశాలు మేరకు పని చేయాల్సి ఉంటుందని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ పేర్కొంది. ఎన్నికల ప్రక్రియ మొత్తం కలెక్టర్ పరిధిలో ఉండాల్సి ఉండగా దానికి భిన్నంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎలక్షన్స్ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం నిబంధనల ఉల్లంఘనని పేర్కొంది. ఎలక్షన్‌కు సంబంధించి ఎంక్వయిరీలు, అప్పీళ్ల కలెక్టర్ పరిధిలోకి వస్తాయని, ఉపాధ్యాయులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేక సెల్‌కు ఎలా వెళ్లాలనే సందిగ్ధం నెలకొందని పేర్కొంది. ప్రత్యేక సెల్ రద్దు చేయకుంటే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని యుటిఎఫ్ స్పష్టం చేసింది.

వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతన్న నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. ఈ మేరకు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్ నుండి ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ శుక్రవారం మాట్లాడారు. కొద్దిరోజులుగా వేడి గాలులు వీస్తున్నాయని, శుక్రవారం 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైందని తెలిపారు. ఎండ తీవ్రత తగ్గే వరకు ప్రజలు బయట తిరగొద్దని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే శరీరానికి లూజుగా మెత్తగా ఉండే తెల్లని దుస్తులు, ముక్కు చెవులకు గాలి తగలకుండా తలపాగా, టోపీ ధరించాలని చెప్పారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటికే పరిమితం కావాలని సూచించారు. మద్యం, పొగాకు, ఇతర మత్తు పదార్థాలకు, టీ, కాఫీ, స్వీట్స్, చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. చిన్నారులు, వృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజూ సరిపడ నీరు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఒఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకుంటే వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చని చెప్పారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మంపై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండిపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే తమ పరిధిలో గల ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంప్రదించి చికిత్స, మందులు పొందాలని సూచించారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

అప్పుడు తిట్టి.. ఇప్పుడు కాకాపట్టే ప్రయత్నం

ఉపాధ్యాయులను ఆకర్షించే ప్రయత్నంలో అధికార పార్టీ అభ్యర్థులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆత్మీయ సమావేశాల పేరుతో ఉపాధ్యాయులను ఒకచోటకు సమీకరించి ఓట్లు అడుగుతున్న అధికార పార్టీ తీరు పల్నాడు ప్రాంతంలో ప్రస్తుతం తీవ్ర చర్చనీయంశమైంది. వైసిపి ప్రభుత్వ హయాంలో ఆర్థిక బకాయిలు, ఉన్నతాధికారుల వేధింపులు, ఉపాధ్యాయులను చులకన చేస్తూ ప్రభుత్వం, అధికార పార్టీ నాయకులు వ్యవహరించిన తీరు, ఉపాధ్యాయ సంఘాల నాయకులుపై అక్రమ కేసులు నేపథ్యంలో ప్రభుత్వంపై ఉపాధ్యాయుల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొంది. అయితే ఉపాధ్యాయులను, నాయకులను ప్రసన్నం చేసుకోవడం ద్వారా ఉపాధ్యాయుల ఓట్లను రాబట్టాలని అధికార పార్టీ అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు. సంఘాల ద్వితీయ శ్రేణి నాయకులను బుజ్జగించి, బెదిరించి ఆత్మీయ సమావేశాలు పేరుతో పిలిపించుకొని ప్రలోభాలకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే అధికార పార్టీ నాయకుల తీరును ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారని తెలిసింది. మరోవైపు ఓ ఉపాధ్యాయ సంఘ జిల్లా కార్యాలయ నిర్మాణం కోసం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్ ఎదుట 10 సెంట్ల స్థలాన్ని ప్రభుత్వ అనుమతి లేకున్నా ఎమ్మెల్యే సిఫార్సుతో అక్రమంగా కేటాయించారని, శంకుస్థాపనలో ఎమ్మెల్యేతోపాటు జిల్లా కలెక్టర్ సైతం పాల్గొన్నారనే విమర్శలు వచ్చాయి. నిబంధనలు మీరడంపై కొందరు కలెక్టర్‌ను కలిసినా సరిగా స్పందించలేదని, దీంతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.

భవనానికి శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్ (ఫైల్)

రహదారి అధ్వానం.. ప్రయాణమంటే భయం..

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో రహదారులు గుంతలమయంగా మారి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కొండమోడు-పేరేచర్ల రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. సత్తెనపల్లి రెంటపాళ్ల, సత్తెనపల్లి, పెదమక్కెన, పాకాలపాడు, భృగుబండ గ్రామాలకు వేళ్లే రోడ్లు దారుణంగా తయారయ్యాయి. గుంతల నుండి తప్పించే ప్రయత్నంలో వాహనదారులు ప్రమాదాలకు గురై పలువురు ప్రాణాలను కోల్పోతున్నారు. నాలుగున్నరేళ్లుగా ఈ దుస్థితి నెలకొన్నా పాలకులు పట్టించుకోలేదని ప్రజలు మండిపడుతున్నారు. సత్వరమే వీటికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

వర్తక సంఘం అధ్యక్షునిగా సుంకర శ్రీనివాసరావు ఏకగ్రీవం

ప్రజాశక్తి - వినుకొండ : నియోజకవర్గం కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ఎన్నిక 500 సభ్యుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా సుంకర శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ తుమ్మలగూడ నన్నేసా, సెక్రటరీ ఉప్పు కృష్ణ, జాయింట్ సెక్రెటరీ దేవిశెట్టి తిరుపతిరావు, సీతారామయ్య, ఇతర సభ్యులు ఎన్నికయ్యారు. ఎన్ఎస్పీ కాలనీలోని మార్కెట్ ఆవరణలో నూతన కమిటీని సత్కరించారు. ఈ సందర్భంగా కేకును సుంకర శ్రీనివాసరావు కట్ చేశారు. కార్యక్రమంలో సుంకర నాగేశ్వరరావు, కటారి వెంకటనారాయణ, సుంకర మల్లయ్య, అడపాల రాములు, షేక్ అహ్మద్‌వలి, సింగంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



అవినీతికర బిజెపి కూటమిని ఓడించాలి : సిపిఎం

ప్రజాశక్తి మంగళగిరి

దేశంలోనే పెద్ద అవినీతికర పార్టీ బిజెపి అని, పెద్ద అవినీతి పరుడు మోడీ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి. కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో సిపిఎం విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. కృష్ణయ్య తన ప్రసంగానికి కొనసాగిస్తూ ఇటీవల ఢిల్లీలో నరేంద్ర మోడీ మాట్లాడుతూ అవినీతి పరులందరినీ అరెస్ట్ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలోనే పెద్ద అవినీతిపరుడు మోడీ అని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వలన నిత్యవసర ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలను నియంత్రించే స్థితిలో మోడీ లేరన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాసే విధంగా మోడీ కార్మిక చట్టాలు తీసుకువచ్చారని విమర్శించారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేకుండా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సిఎఎ అమలు చేస్తామని చెప్పి దేశంలో ప్రజలను మతాల వారీగా విభజించి రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందాలని మోడీ ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. సీఏఏకు దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో బిజెపి ఏమి చేయాలో తోచని స్థితిలో ఉందని అన్నారు. దేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి ఓడిపోతుందని తెలిపారు. రాష్ట్రంలో విభజన చట్టంలోని 12 అంశాలను అధికారంలో ఉన్న వైసిపి, టిడిపి పార్టీలు అమలు చేయ లేదని, రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నప్పటికీ మోడీ ప్రభుత్వాన్ని రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బలపరుస్తుందని బలపరచడం అన్యాయమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి, టిడిపి కూటమిని ఓడించాలని, ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థులను గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 20 వేల మందికి పైగా పేదలు ఇళ్లు వేసుకొని నివసిస్తున్నారని, వారికి ఇంతవరకూ పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. అనేక గ్రామాల్లో సిపిఎం ప్రజా పోరాటాలను నిర్వహిం చిందని అన్నారు. మంగళగిరి నియోజకవర్గం నుండి ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థి పోటీ చేస్తున్నారని వారిని గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకర్‌రావు మాట్లాడుతూ మంగళగిరి నియోజక ˆవర్గంలో ప్రజా సమస్యల కోసం పోరాడే ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నియోజవర్గంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సిపిఎం పోరాటం చేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే కమ్యూనిస్టులు చట్టసభల్లోకి వెళ్లాలని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సూర్యారావు మాట్లాడుతూ ప్రజా పునాది కలిగిన మంగళగిరి నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ చిష్టి మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ, లౌకిక వాద పరిరక్షణ కొరకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తుందని విమర్శించారు. సిఎఎ వలన మైనార్టీలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి రానున్న ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ, ఎం రవి, ఎన్ భావన్నారాయణ, కె నళిని కాంత్, ఈమని అప్పారావు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, ఆటో వర్కర్స్ యూనియన్ గుంటూరు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి కృష్ణయ్య, వేదికపైన పాశం రామారావు, మంగళగిరి అభ్యర్థి జొన్నా శివశంకర్ తదితరులు

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-తాడేపల్లి : ఖఇండియా వేదిక అభ్యర్థులుగా మంగళగిరి అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎం.సూర్యారావు కోరారు. శుక్రవారం తాడేపల్లి పట్టణంలోని పద్మశాలీయ బజారులోని భావనారుషి ఆలయం వద్ద, ముగ్గురోడ్డులో, ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్‌ల వద్ద జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆయా సమావేశాలకు డి.కోదండరామయ్య, డి.విజయ బాబు అధ్యక్షత వహించారు. సమావేశాల్లో కె.మేరి, ఉడతా వీరాంజనేయులు, ప్రసాద్, అవ్వారు కోటిరామ్మూర్తి, మంద్రు నాని, వై.శ్రీనివాసరావు, ఫిరోజ్‌ఖాన్, క్రీస్తుదాసు, జయసుధాకర్, బూరుగ వెంకటేశ్వర్లు, వేముల దుర్గారావు, సురేష్‌రాజు, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని మంగళగిరి నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకరరావు అన్నారు. ఉండవల్లి అంబేద్కర్ నగర్‌లో జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవకాశవాద, స్వార్థపూరిత నాయకులను గెలిపిస్తే ప్రజలకు తిప్పలు తప్పవన్నారు. మంగళగిరి ప్రాంతంలో ప్రజా సమస్యలపై నిరంతరం పని చేస్తున్న సిపిఎంకు వేసే ఓటు వృథా కాదన్నారు. ఇండియా కూటమి అభ్యర్థులు గెలవడం ద్వారానే బిజెపి ప్రమాదాన్ని అడ్డుకోగలమని, అభివృద్ధిని సాధించగలమని అన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అధి కారమే పరమావధిగా భావిస్తున్న వారికి చైతన్యవంతమైన ఓటర్లు గుణపాఠం చెప్పి, నిరంతరం ప్రజల కోసం పనిచేసే వామపక్ష అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించి నప్పుడే అసెంబ్లీలో ప్రజా సమస్యలు వెలుగులోకి వస్తాయ న్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఎస్‌కె ఎర్రపీరు, ఎస్ ఇమ్మానియేల్ రాజు, టి.బక్కిరెడ్డి, సైకం వెంకటనారాయణ, బి కోటేశ్వరరావు, కంచర్ల శేషయ్య, సూరిబాబు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొరివి వినయ్‌కుమార్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ.500 గ్యాస్ సిలిండర్, తెలంగాణ, కర్నాటకలో అమలు చేసిన ఆరు సూత్రాల సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడతారని కొరివి వినయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రత్తిపాడు బస్టాండ్ సెంటర్‌లో బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాడు కాంగ్రెస్‌పార్టీ అభ్యరి కొరివి వినయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. ప్రత్తిపాడు నుండి తనను గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో 253 పోలింగ్ కేంద్రాల్లో తమ పార్టీ తరపున ఏజెంట్లు పనిచేస్తారని తెలిపారు. జగ్జీవన్‌రామ్ జయంతి నుండి ప్రచారం ప్రారంభిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చేరుకురి శ్రీనివాసరావు, వంకదారి శ్రీనివాసరావు, వేముల విజయ్ కుమార్, దిబ్బయ, అందుకూరి కుమార్, చంద్ర నాయక్, పూర్ణ నంద బాబు, నాగూర్ బాబు, సంబశివరావు, తదితరులు పాల్గొన్నరు.

మాట్లాడుతున్న కొరివి వినయ్‌కుమార్

టిడిపిలో చేరిన తాడిశెట్టి

కండువా కప్పి ఆహ్వానించిన లోకేష్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరుకు చెందిన వైసిపి నాయకులు పలువురు శుక్రవారం ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని తన నివాసంలో వారందరికీ యువనేత నారా లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ బీసీలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకున్న పార్టీ తెలుగుదేశం కృషి చేసిందన్నారు. ఆదరణ పథకం కింద రూ.962 కోట్లతో నాణ్యమైన పనిముట్లు అందజేశామన్నారు. జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీలకు ప్రత్యేక హామీలు ఇచ్చాం. 50 ఏళ్ళ నిండిన బీసీ సోదరులకు పెన్షన్, పెళ్లికానుక ద్వారా రూ.లక్ష సాయం, ఉపకులాల వారీగా కార్పోరేషన్లు ఏర్పాటుచేసి నిధులు కేటాయిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు సోదరుడు తాడిశెట్టి మురళీ ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. మురళీ సతీమణి అమల, మాజీ జడ్పీటిసి భూపతి శ్రీనివాసరావు, జయరామ్ నాయుడు, కార్పొరేటర్ మల్లిబోయిన ఆవల్లి , మాజీ కార్పొరేటర్లు అడపా కాశీవిశ్వనాథం, సంబరాల వాసు, వంజరపు రత్నకుమారి, రేఖా ఉమామహేశ్వరి, ఇంకొల్లు శంకర్ రావు, రెడ్డిపాలెం సర్పంచ్ బుజ్జి (రెడ్డిపాలెం), మాజీ సర్పంచ్ లు యర్రంశెట్టి వేణుగోపాల్, చింతా సుబ్బారావు, ఎలిమినేటి వెంకటేశ్వర్లు, మోడావత్ శ్రీను నాయక్, మాజీ ఎంపిటిసిలు మల్లెంపాటి శేషగిరిరావు, వేల్పూరి వెంకటస్వామి, వైసిపి రాష్ట్ర నాయకులు చంగలశెట్టి సత్యనారాయణ, చింతల దేవి, సుబ్బారావు (రెడ్డిపాలెం), బిసి నాయకులు, విన్నకోట శంకర్, విన్నకోట మధు, కొండబోయిన శ్రీనివాసరావు, ఎస్టీ నాయకుడు పరసా కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు డైరక్టర్ తాళ్ల నాగరాజు, ప్రముఖ నాయకులు ఈదర సాయిప్రసాద్ చౌదరి, ఐలా శ్రీనివాసరావు (పాతగుంటూరు), మంగళగిరి చేనేత నాయకులు కానుగుల రవి, కాపు నాయకుడు నామాల శశిధర్, ఆర్యవైశ్య ప్రముఖులు వెచ్చా కష్ణమూర్తి, సగర నాయకులు రెడ్డి వీరస్వామి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ టిడిపి ఇన్చార్జి కోవెలమూడి నాని, పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి, తూర్పు టిడిపి అభ్యర్థి నజీర్ అహమ్మద్, ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, గుంటూరు పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికష్ణ మీడియా కో ఆర్డినేటర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జొన్నా శివశంకర్

ఎండలు పెరుగుతున్నాయి.. అప్రమత్తంగా ఉండాలి..

ఇండియా వేదిక మంగళగిరి అభ్యర్థి జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

పల్లెటూరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉండవల్లి సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఉండవల్లి మాజీ సర్పంచ్, ఇండియా వేదిక మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్నా శివశంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెటూరు ట్రస్ట్ వారి సేవలు గత దశాబ్ద కాలంగా కొనసాగుతున్నాయన్నారు. సమ్మర్ క్యాంపులు, మెడికల్ క్యాంపులు, జాబ్ మేళాలు, ఉచిత అన్నదానాలు, గవర్నమెంట్ స్కూళ్లలో పుస్తకాలు, బ్యాగుల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజల మన్నలను పొందారన్నారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు నానాటికి పెరుగుతున్న నేపథ్యంలో వడగాలులకు గురికాకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మండుటెండల్లో పేద ప్రజల దాహార్తిని తీర్చడానికి పల్లెటూరు ట్రస్టు వారిని ఆదర్శంగా తీసుకుని పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జొన్నా రాజేష్, బక్కిరెడ్డి, కాశిరెడ్డి, రమేష్, కోట బుజ్జి, కొత్తపల్లి శ్యామ్ కుమార్, గాజుల సాయి సురేష్, దాసరి దుర్గ మల్లేశ్వరరావు, అంగడాల ఈశ్వర్, మాడా శరత్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

షాపు నిర్వాహకులతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు

ఏటి అగ్రహారంలో ఫ్యాన్సీ షాపు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్వప్న ఫ్యాన్సీ అండ్ బ్యూటీ యాక్సెసరీస్ షాప్‌ను ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తదితరులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక జీవన విధానంలో ఫ్యాన్సీ, బ్యూటీ ఉత్పత్తులకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. స్వయం ఉపాధి ద్వారా జీవితంలో ఎదగాలని ఏర్పాటు చేసిన షాపును ప్రజలు ఆదరించాలని కోరారు. అనంతరం మొదటి వస్తువును డొక్కా మాణిక్యవరప్రసాద్ కొనుగోలు చేశారు. కార్యక్రమంలో షాపు నిర్వాహకులు ఉద్దగిరి స్వప్నప్రియ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారం అందుకుంటున్న సత్యవతి

సత్యవతికి ఉత్తమ కథా పురస్కారం

ప్రజాశక్తి-గుంటూరు

బాల చెలిమి బాలసాహిత్య పత్రిక వారు నిర్వహించిన పర్యావరణ కథల పోటీల్లో గుంటూరుకు చెందిన బాలసాహిత్య రచయిత్రి, కవయిత్రి, అనువాదకులు దినవహి సత్యవతి 'చిన్ను-బన్ను' అనే బాలల కథకు ఉత్తమ కథా పురస్కారం అందుకున్నారు. సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సత్యవతి బహుమతి అందుకున్నారు. కార్యక్రమంలో గరిపల్లి అశోక్, డాక్టర్ ఎస్.రఘు, కన్నెగంటి అనసూయ, చొక్కాపు వెంకటరమణ, బాల చెలిమి సంపాదకులు, చిల్డ్రన్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్ల పంపిణీ 98.02 శాతం పూర్తి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక చిలకలూరిపేట పరిధిలోని 29 సచివాలయాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నాటికి దాదాపు 98.02 శాతం పూర్తి చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇళ్ళు మారిన వారు, సమయానికి ఊళ్లో లేని వారు, షిఫ్ట్ పద్ధతిలో పనులు చేసుకునేవారు, సిబ్బంది వెళ్లే సమయానికి ఇళ్లల్లో లేని వారు మాత్రమే పింఛన్ తీసుకోలేదని పేర్కొన్నారు. శుక్రవారం సెలవురోజు అయినప్పటికీ సచివాలయ సిబ్బంది పంపిణీ చేసినట్లు తెలిపారు.

27వ వార్డులో 'జయహో బిసి'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరచి పూర్తి స్థాయిలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక 27వ వార్డు జమ్మిచెట్టు వద్ద జరిగిన 'జయహో బిసి'. కార్యక్రమంలో పాల్గొని మాటాడారు. బిసిలకు మనుగడ, అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లోనే సాధ్యమవుతుందన్నారు.

జనసేనతో అరవిందబాబు సమావేశం

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు నరసరావుపేట జనసేన ఇన్-ఛార్జ్ సయ్యద్ జిలానితో శుక్రవారం భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు నాయకులు చర్చించుకున్నారు. చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ కూటమి గెలుపు కోసం అందరు కలిసి పని చేయాలని కూటమి కార్యకర్తలను కోరారు. అనంతరం సయ్యద్ జిలాని మాట్లాడుతూ ఉమ్మడి అభ్యర్థి అరవింద బాబుకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. సమావేశంలో షబ్బీర్, ఆయుబ్,లాయర్ చెన్నుపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-నకరికల్లు

రాష్ట్రంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-బిజెపి-జనసేన కూటమి విజయం సాధిస్తుందని సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. నకరికల్లులో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపిపి నాగోతు సౌరయ్య, బద్దుల నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో 225 ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ కుటుంబాలు కన్నా సమక్షంలో టిడిపిలో చేరాయి. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు నాదెండ్ల సత్యనారాయణ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ టి.వెంకట్రావు, మాజీ ఎంపిపి ఎస్.కోటేశ్వరరావు, జనసేన మండల ఉపాధ్యక్షులు బి. శ్రీను, బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మున్వర్ పాల్గొన్నారు.

రోడ్ షో విజయవంతానికి ప్రచారం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

నేడు సత్తెనపల్లిలో జరగనున్న చంద్రబాబు నాయుడు ప్రజాగళం రోడ్ షో ను విజయవంతం చేయాలని కోరుతూ తెలుగు మహిళలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. సత్తెనపల్లి పట్టణంలోని 11,12 వార్డుల్లో శుక్రవారం తెలుగు మహిళా నాయకులు ఇంటింటికి తిరిగారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మన్నెం శారదా , పార్లమెంటు నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు సంధ్య,శాంత కుమారి,శిరిషా, తులసి పాల్గొన్నారు.

సత్తెనపల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, కలెక్టరేట్‌లో నివాళలర్పిస్తున్న కలెక్టర్ ఎల్. శివశంకర్, జిల్లా పోలీస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎస్‌పి జి. బిందుమాధవ్,

బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శనీయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

బాబూ జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలు స్థానిక వైసిసి కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాబూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట మంత్రి అం బటి రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూజీ స్వాతంత్ర సమరయోధుడుగా, భారతదేశ తొలి ఉప ప్రధా నిగా అనితం మైన సేవలు అందించారని కొని యాడారు. అనంతరం ఆయన బైక్ పై కార్య కర్తలతో డప్పుల వాయిద్యాల మధ్య వేడు కగా స్థానిక అమరావతి బస్టాండ్ వద్ద ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్దకు చేరుకొని ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి డప్పును తగిలించుకొని మిగతా డప్పు కళాకారులతో కలసి డప్పు వాయించి కార్యకర్తల్లో హుషారు నింపారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, పార్టీ నాయకులు పక్కాల సూరిబాబు, పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక జయపాల్ పాల్గొన్నారు .

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బాబూ జగజ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అని జిల్లా కలెక్టర్ ఎల్. శివ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో జగ్జీవన్ రామ్ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు, యువతకు ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, ఇన్‌ఛార్జి సాంఘిక సంక్షేమ అధికారి వరలక్ష్మి, ఐసిడిఎస్ పిడి ఉమారాణి, పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో

బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా పోలీసు కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ రాఘవేంద్ర, ఎఆర్ అదనపు ఎస్పీ రామచంద్ర రాజు, ఎఆర్ డిఎస్పీ గాంధీ పాల్గొన్నారు.

బడుగు వర్గాల అభ్యున్నతికి ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ సంస్థ స్థాపించడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని నరసరావుపేట టిడిపి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేటలోని టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో నివాళులర్పించారు. నరసరావుపేటలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. నరసరావుపేటలోని జిల్లా టిడిపి కార్యాలయంలో రాష్ట్ర టిడిపి డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడి యాల వెంక టేశ్వరరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక చిలకలూరిపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మిత్ర పక్షాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు మాదిగ, ఉపాధ్యక్షుడు మేధార విజయ్‌సాగర్, చిలకలూరిపేట ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కె.క్రాంతి మాదిగ పాల్గొన్నారు. స్థానిక పండరీపురంలోని టిడిపి ప్రధాన కార్యాలయంలోనివాళులర్పించారు. నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో రాష్ట్ర మహిళ సంఘం నాయకులు నివాళులర్పించారు. చిలకలూరిపేటలోని తహశీల్దార్ కార్యా లయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఎస్సి, ఎస్టి, బి.సి సంఘాల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

'జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వండి'

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక నరసరావుపేట రోడ్డులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కెవిపిఎస్, రైతు సంఘం, సిఐటియు నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు కె.హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో దళితుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేయాలని, చట్టసభల్లో తగిన ప్రాతి నిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శివరామకృష్ణ, నాసర్ బి, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, వైసిపి నాయకులందరితో బాబూ జగ్జీవన్‌రామ్ జీవితచరిత్రను ఒక్కసారైనా చదివించాలని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జివి ఆంజనేయులు అన్నారు. అధికారమదం తలకెక్కి దళిత, బహుజన వర్గాల బాధలు పట్టని వారికి బాబుజీ జీవిత చరిత్రతోనైనా కళ్లు తెరుచుకోవాలనే ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తో కలసి స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఆయన నివాళులర్పించారు. వినుకొండలోని టిడిపి కార్యాలయంలో జి.లీలావతి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి టిడిపి ప్రజా వేదికలో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. బిసి సంఘాల నాయకులు అమరావతి బస్టాండ్ సెంటర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడిలో,సత్తెనపల్లి బార్ అసోసియేషన్‌లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వ హించారు. జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్ కుమార్ నివాళులర్పించారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

సిపిఎం ఆధ్వర్యంలో పిలుట్ల రోడ్డులోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం,కార్మిక హక్కు లను నిలబెట్టుకోవడం కోసం కృషి చేయడమే జగ్జీవన్‌రామ్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. నివాళులర్పించినవారిలో సిపిఎం నాయకులు బి.నాగేశ్వర రావు, జి.బిక్షాలు, షేక్ బాబు,సుబ్రహ్మణ్యం, అరటికాయల నాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరులోని సెంటర్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రమైన ముప్పాళ్లలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కందుల జార్జ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్, పత్రా ఫిలిప్, సంతమాగులూరు ఎంఇఒ కోటేశ్వరరావు నివాళులర్పించారు.

ఈపూరులో నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నరసరావుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కాకాని సుధాకర్

నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో నివాళులర్పిస్తున్న లావు శ్రీకష్ణ దేవరాయలు, చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేటలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

చిలకలూరిపేటలో నివాళులర్పిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

వినుకొండలో నివాళులర్పిస్తున్న జివి ఆంజనేయులు

పిడుగురాళ్లలో నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సత్తెనపల్లిలోలో నివాళులర్పిస్తున్న కన్నాలక్ష్మీనారాయణ

ముప్పాళ్లలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో ముగ్గురోడ్డు, సాయిబాబాగుడి, చర్మకార భవనం వద్ద ఉన్న బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్., గుంటూరు జిల్లా జెసిఎస్ అధ్యక్షులు ఈదులమూడి డేవిడ్‌రాజు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, అమరా నాగయ్య, మున్నంగి వివేకానందరెడ్డి, దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, మేకా వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి పట్టణ టీడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలు నిర్వహించారు. పెనుమాక గ్రామంలోని కొత్తూరు సెంటర్ వద్ద బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నాయకులు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జిగ, స్వీట్లు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి చేబ్రోలు :చేబ్రోలులో జగ్జీవన్‌రామ్‌జయంతి వేడుకలు నిర్వహంచారు. పొన్నూరు శాసన సభ్యులు, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్య, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విశ్రాంతి ప్రధాన ఉపాధ్యా యులు పులి ప్రభుదాసు, జిల్లా ఈ సి కారుమూరి రాజేంద్ర, పినపాటి జాయిస్ పాల్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడురూరల్ : బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు పెదనందిపాడు సేవ శక్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత వారి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవా శక్తి యూత్ అధ్యక్షులు కొమ్మినేని గోపి. శాంతి బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ : పొన్నూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నరేంద్ర కుమార్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ :పొన్నూరు పట్టణం జి.బి.సి రోడ్డు లో బాబు జగజీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పొన్నూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో షేక్ నాజర్, మొల్ల కరీం, అంబటి వెంకటేశ్వర్లు, దేవరకొండ గోపి, గూడవల్లి గంగాధర్ రావు, మోపర్తి శ్రీరామ్,కొత్తపల్లి వినయ్ బాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎం టి ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి . ముందుగా గ్రామంలోని జగజ్జీవన్ రావు విగ్రహానికి సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ బాబు జగజీవన్ రావు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. దళిత నాయకుడిగా పార్లమెంటులో వివిధ పదవులలో ఉండి దళితుల సమస్యలపై కషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వడ్డేశ్వరం గ్రామ శాఖ కార్యదర్శి వడ్డేశ్వరం పున్నయ్య, సిపిఎం నాయకులు వడ్డేశ్వరం కోటేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -తాడికొండ

మండలంలోని ఎస్సీ కాలనీలలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ తోకల సరోజిని , ధూళిపాళ్ల నాగేశ్వరరావు, బెజ్జం సాయి ప్రసాద్, ఎండి జగ్జీష్ ఉండవల్లి నరసింహారావు ,ఉయ్యూరు వెంకటరెడ్డి , నూతక్కి అప్పారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్

భారత మాజి ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలత స్థానిక స్టేషన్ రోడ్లో జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సినీ దర్శకుడు దిలీప్ రాజా దర్శకత్వంలో తెరకెక్కనున్న బాబు జగజ్జీవన్ రామ్ బయోపిక్‌లో నటుడు మిలటరీ ప్రసాద్ జగజ్జీవన్ రామ్ వేషధారణలో యాచకులుకు ఒక్కొక్కరికి రూ 116 అందజేశారు. ఈ సందర్భంగా దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ జన్మించి నేటికి 116 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్టేషన్ రోడ్డు, బస్ స్టాండ్, పట్టణ పరిసరాల్లో సంచరిస్తున్న యాచకులకు తమవంతు చిరు ఆర్థిక సాయం అందించామన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పేదవారు కడుపునిండా భోజనం చేయాలనే ఆలోచనతో వినూత్నంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. జగజ్జీవన్ రామ్ పాత్రలో పేదోడి కడుపు నింపే ప్రయత్నం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని నటుడు మిలటరీ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ దర్శకుడు వెంకీ రావణ్ తదితరులు పాల్గొన్నారు.


తెనాలిలో


చేబ్రోలులో

వడ్డేశ్వరంలో

తాడేపల్లిలో

'చిన్నారి అక్షర సేద్యం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ప్రస్తుత విద్యా విధానంలో విద్యార్థులు తాము మాట్లాడే భాషపై పట్టు సాధించలేని పరిస్థితుల్లో ఉన్న మాట వాస్తవం అని మంగళగిరి డాన్ బోస్కో రెక్టార్ ఫాదర్ చిన్నప్ప అన్నారు. ఏపీ రాజధాని అమరావతి,ఎర్రబాలెం పరిధిలో గల డాన్ బోస్కో పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ థామస్ చిన్నప్ప 9వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం మంగళగిరి డాన్ బోస్కో ఆవరణలో 'ది ప్రేమ్ నివాస్ అనాథ, వికలాంగుల అసోసియేషన్' నిర్వాహకులు, సభ్యులు ఫాదర్ థామస్ వర్ధంతి కార్యమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటిగా పాఠశాల ఆవరణలో గల ఫాదర్ థామస్ విగ్రహానికి రెక్టార్ ఫాదర్ చిన్నప్ప,పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ కె. యస్ జోసెఫ్ పలువురు పూర్వ విద్యార్థులు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆ పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టరు ఈపూరి శేషగిరి చిన్నారి విద్యార్థులలో ప్రాథమిక విద్యా నైపుణ్యం మరింత మెరుగుపరుచుకునేలా పిల్లల కోసం ఒక ప్రత్యేక పుస్తకం రూపొందించగా 'చిన్నారి అక్షరసేద్యం' ప్రత్యేక పుస్తకం డాన్ బోస్కో ఫాదర్స్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం పాఠశాల విద్యార్థులు అందరికి చాలా ఉపయోగకరమైన పుస్తకం అని,అలాగే ప్రాథమిక విద్యను అభ్యసించే విద్యార్థులకు మరింత ప్రత్యేక పుస్తకంగా ఉంటుంది అని డాక్టర్ ఈపూరి శేషగిరి అన్నారు.

ఉగాది కవి సమ్మేళనంలో సత్కారం

ప్రజాశక్తి-తెనాలి :ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన మద్రాస్ విశ్వవిద్యాలయం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కవి సమ్మేళనంలో రూరల్ గ్రామం కొలకలూరు కి చెందిన కవి, సాహితీ రత్న నూతక్కి పూర్ణ అజ్ఞాచారి పాల్గొన్నారు. 'తెలుగు ఘనత' శీర్షికన పద్య పఠనం చేశారు. పద్య పఠనం ఆనంతరం ప్రజ్ఞాచారిని ముఖ్య అతిథిగా పాల్గొన ప్రముఖ సినీ గేయ రచయిత భువన చంద్ర, మద్రాసు విశ్వ విద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ విస్తాలి శంకరరావు, డాక్టర్ పాండు రంగ కాళియప్ప, డాక్టర్. నిడమర్తి వసుంధరా దేవీ, పలువురు సాహితీ ప్రముఖులు పూర్ణ ప్రజ్ఞాచారిని ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించారు. పూర్ణ ప్రజ్ఞాచారిని పలువురు సాహితీ ప్రియులు అభినందించారు.

స్థానిక సమస్యలకు తక్షణ పరిష్కారం

మంత్రి విడదల రజని

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

స్థానిక బ్రాడిపేటలో మహిళలతో మంత్రి విడదల రజని శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైసిపి నాయకులు జ్వాలా నరసింహారావు నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానికంగా ఉన్న అనేక సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, కార్పొరేటర్ ఈచంపాటి ఆచారి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్,వైసిపి నాయకులు బందా రవీంద్రనాద్,రత్నప్రసాద్ ,మహేంద్ర గులేచా,జక్కా శ్రీనివాస్, డేవిడ్ ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.నరసింహారావు కుటుంబ సభ్యులు మంత్రి ఘనంగా సన్మానించారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి సారథ్యం వహించిన ఘనత బాబూ జగ్జీవన్ రామ్‌దే నని మంత్రి విడదల రజని అన్నారు. గుంటూరు చంద్రమౌళి నగర్ వైసిపి కార్యాలయంలో శుక్రవారం మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాసనమండలి విప్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరి, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు తదితరులు జగజ్జీవన్ రాం చిత్రపటానికి నివాళి అర్పించారు.

పేదల సంక్షేమమే మా అజెండా

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా సంక్షేమంతో పాటు నియోజకవర్గ అభివృద్ధే బహుజన సమాజ్ పార్టీ మేనిఫెస్టో అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కూరపాటి సుబ్బారావు అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా బిఎస్పి తెనాలి నియోజకవర్గ అభ్యర్థిగా పట్టణానికి చెందిన కె సునీల్ సందీప్‌ను నియమించిన సందర్భంగా స్థానిక ఎన్జీవో కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీలలో మూడవ స్థానంలో ఉన్న బిఎస్పి లక్ష్యం బహుజనుల రాజ్యాధికారమేనని చెప్పారు. సునీల్ సందీప్ మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కషి చేస్తానన్నారు. సునీల్ సందీప్ తెనాలి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నికైన నేపథ్యంలో పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు. సమావేశంలో పలువురు బిఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక బోసురోడ్డు లోని గణేష్ భీమ లింగం వీధి లో టీడీపీ మైనార్టీ నాయకులు జిలాన్ ఖాన్, ఫజల్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నాదెండ్ల మనోహర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెమ్మసాని చంద్రశేఖర్ సోదరుడు పేమ్మసాని రవి, రహంతుల్లా భేగ్, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మలేరియా సిబ్బంది ఆధ్వర్యంలో డ్రైడే

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక సుల్తానాబాద్ వడ్డెర కాలనీలో మలేరియా సిబ్బంది శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మలేరియా సిబ్బంది ఆశ కార్యకర్తలతో కలసి ఇంటింటికి తిరిగి నీటినిల్వలు కారణంగా కలిగే అనర్థాలు వివరించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. దోమతెరలు వాడటం, పూర్తి వస్త్రధారణ ధరించడం ద్వారా దోమ కాటు నుండి రక్షణ పొందొచ్చని సూచించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, బండారు మల్లేశ్వరరావు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మారుతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి పట్టణం నులకపేటలో మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి గత ఐదు సంవత్సరాలుగా మారుతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగాల వెంకటేష్, వడ్డేశ్వరపు స్టాలిన్, కాశీం బాబు, లీలా కృష్ణా, చాంద్ బాషా, రాయపూడికిరణ్, కాటాబత్తుని నిర్మల, సాగర్ పాల్గొన్నారు.

ఇసుక మాఫియా దాడి కేసు నమోదులో పోలీసుల వివక్ష

ప్రజాశక్తి - తెనాలి : ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న సందర్భంగా దళితులపై జరిగిన దాడి ఘటనపై కేసు నమోదులో పోలీసులు వివక్ష చూపుతున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నం ధర్మారావు ఆరోపించారు. ఘటనలో గాయపడి తెనాలి జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్న వి బాలరాజును శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ ఇటీవల కొల్లిపర మండలం మున్నంగి గ్రామంలో అక్రమంగా జరుగుతున్న ఇసుక రవాణాను వేమూరి బాలరాజు తో పాటు మరికొందరు గ్రామస్తులు అడ్డుకున్నారన్నారు. ఆ సందర్భంగా ఆగ్రహించిన ఇసుక మాఫియా ట్రాక్టర్లతో ద్విచక్ర వాహనాలను తొక్కించటం, అడ్డుకున్న వారిపై దాడి చేయటం తెలిసిందే. అయితే ఈ ఘటనపై కేసు నమోదు చేయడంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నలుగురు వ్యక్తులను పోలీసులు కేసు నుంచి తప్పించారని ఆరోపించారు. తక్షణమే ఆ నలుగురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని, అలాగే నిందితులను తప్పించి వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న డిఎస్పి, సిఐ, ఎస్ఐ పై ఉన్నత న్యాయస్థానానికి, ఎన్నికల కమిషనర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

యువతను మోసం చేసిన వైసిపి

ప్రజాశక్తి - తుళ్లూరు

యువతను అన్ని విధాలా మోసం చేసిన వైసిసికి ఓటమి తప్పదని మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పూరి నరేష్ చౌదరి అన్నారు. మండల కేంద్రం తుళ్లూరులోని టిడిపి కార్యాలయం లో శుక్రవారం తెలుగు యువత నియోజక వర్గ విస్తృత సమావేశం జరిగింది. నరేష్ చౌదరి మాట్లాడుతూ, పారిశ్రామిక రంగం అభివృద్ధి చెంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం యువతను వంచించిందని మండిపడ్డారు. తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు కూటమి బలపరచిన ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు పెమ్మ సాని చంద్రశేఖర్,తెనాలి శ్రావణ్ కుమార్ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల, గ్రామ అధ్యక్షులు ధనేకుల సుబ్బారావు, కాటా అప్పారావు, దామినేని శ్రీనివాసరావు,అనూప్, పి రామ చంద్రరావు,నెలకుదిటి చందు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన ఎస్‌పి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటిని నరసరావుపేట కలెక్టరేట్‌లో శుక్రవారం పల్నాడు జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ కలిశారు. గురు వారం బాధ్యతలు స్వీకరించిన ఎస్‌పి మర్యాద పూర్వకంగా కలెక్టర్‌ని కలిశారు. సార్వత్రిక ఎన్నికలు - 2024లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా నిర్వహిం చడానికి సంయుక్తంగా కృషి చేస్తామని ఇరువురు జిల్లా అధికారులు తెలిపారు.

10వ తరగతి మూల్యాంకనంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి స్థానిక ప్రకాష్ నగర్ లో గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల మూల్యాంకన కార్యక్రమాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మూల్యాంకనకు సంబంధించి నిర్వహించిన ఏర్పాటు ్లను అడిగి తెలుసుకున్నారు. ప్రత్య క్షంగా మూల్యాంకన ప్రక్రియ ను పర్యవేక్షించారు. సిబ్బందితో మాట్లాడి పరీక్షలు నిర్వహించిన తీరు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర్లు డిప్యూటీ డిఈఓ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి మూల్యంకనం ఆకస్మిక తనిఖీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్

ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

ఎపిజిఇఎ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా చాంద్‌బాషా మరోసారి ఎన్నికయ్యారు.

స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం ఎపిజిఇఎ జిల్లా నూతన కార్యవర్గం అభినందన సమావేశం నిర్వహించారు.ఎన్నికల అధికారిగా జి.నాగసాయి, సహ ఎన్నికల అధికారిగా కిషోర్‌కుమార్, ఎన్నికల అబ్జర్వర్‌గా సుగుణ వ్యవహరి ంచారు. ఈఎన్నికల్లో జిల్లా కార్యదర్శిగా కె.వి.యస్.శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కరిముల్లా షాఖదరి, జిల్లా సహ అధ్యక్షులుగా మహేష్‌బాబు, కోశాధికారిగా పోతురాజు, ఉపాధ్యక్షులుగా హుస్సేన్‌ఖాన్, డాక్టర్ హనుమంతరావు, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాసరావు, హరికష్ణ ఎన్నికయ్యారు. వీరికి జిల్లాలో పలు తాలూకా యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, నగర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు అందరూ అభినందనలు తెలియజేశారు

ఇన్నోవేషన్, సస్టైనబుల్ బిజినెస్ ప్రాక్టీసెస్ ఇన్ డిజిటల్ ఎరా పై

విఐటిలో అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయంలో విఐటి స్కూల్ ఆఫ్ బిజినెస్, న్యూకాజిల్ విశ్వవిద్యాలయం (ఆస్ట్రేలియా), ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ బెటర్ ఫ్యూచర్ (ఆస్ట్రేలియా) సంయుక్త సహకారంతో ఇన్నోవే షన్, సస్టైనబుల్ బిజినెస్ ప్రాక్టీసెస్ ఇన్ డిజిటల్ ఎరా అనే అంశంతో రెండు రోజుల అంతర్జా తీయ సదస్సు శుక్రవారం ప్రారం భమయ్యింది. ఈ సదస్సులో డిజిటల్ యుగంలో ఇన్నోవేషన్, సుస్థిరత లక్ష్యాలపై కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, సాంకేతిక సెషన్, ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహిస్తారు. వ్యాపార వృద్ధి, పర్యావరణ సారథ్యం రెండింటినీ ప్రోత్సహించే అత్యాధునిక వ్యూహాలు, సాంకేతికతలు, ఆదర్శప్రాయమైన పద్ధతులను అన్వేషించడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని సదస్సులో వక్తలు అభిప్రాయ పడ్డారు. సదస్సుకు హాజరైన అతిధులకు, విద్యార్థులు, డీన్ డాక్టర్ అరుణ్‌కుమార్, శివకుమార్ స్వాగతం పలికారు. సదస్సులో 9 టెక్నికల్ సెషన్‌లలో మొత్తం 109 పేపర్లు సమర్పించబడ్డాయని డాక్టర్ సుహైల్ అహ్మద్ భట్ చెప్పారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ వి కోటా రెడ్డి మాట్లాడుతూ అనేక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో చేసుకున్న ఎంఒయులు విశ్వవిద్యాలయానికి తలమాణికమని ప్రశంసించారు. విశ్వవిద్యాలయంలోని ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా విద్యార్థులలోని యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహి ంచేందుకు నిధులను కూడా అందచేస్తున్నామని ఈ సౌకర్యాలన ప్రతి విద్యార్థి ఉపయోగి ంచుకోవాలని కోరారు. రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో అవలంబించాల్సిన స్థిరమైన విధానాల గురించి వివరించారు. పాలసీ, రిస్క్ మేనేజ్‌మె ంట్‌తో కూడిన ఆవిష్కరణల స్థిరత్వాన్ని నిర్ధేశించటానికి ఈ సదస్సు ఉపయోగ పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.డిజైన్ రిక్రూటింగ్, జెపి మోర్గాన్ చేజ్, యూఎస్ఏ నుండి హాజరైన పాప్స్ ముప్పా మాట్లాడుతూ నేటి అభివద్ధి చెందుతున్న డిజిటల్ యుగంలో వ్యాపారాలు అభివృద్ధి చెందడానికి సృజనాత్మక ఆవిష్కరణలు, స్థిరత్వం అనివార్యంగా మారాయన్నారు. కార్యక్రమ ంలో డీన్ డాక్టర్ రవీంద్ర, జయశ్రీ గోపాల్, డాక్టర్ సీతాలక్ష్మీ, అబ్దుల్ ముఖీత్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

జగ్జీవన్‌రామ్‌కు పలువురు ఘన నివాళి

భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని నగరంలోని పలు సంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక కలెక్టరేట్లోని విసి సమావేశ మందిరంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఏం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబుజగ్జీవన్ రామ్ గొప్ప సమతావాది, సంఘసంస్కర్త, గొప్ప స్వాతంత్ర సమరయోధులు అని, అతిపిన్న వయసులోనే మంత్రి పదవిని అలంకరించారన్నారు. దాదాపు 40 ఏళ్లపాటు వివిధ కేంద్ర మంత్రి పదవులు నిర్వహించారన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేయడంలో కషి చేశారన్నారు. రక్షణ మంత్రి, క్యాబినెట్‌లో వివిధ హోదాలలో పనిచేసే పదవులకే వన్నెతెచ్చారన్నారు. తొలి దళిత ఉప ప్రధానిగా ఎన్నికై ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ పెద్ది రోజా, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదన్‌రావు, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి వీరాచారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ప్రేమకుమారి, హార్టికల్చర్ ఉపసంచాలకులు రవీంద్రరావు, లీగల్ సెల్ పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఏఎస్‌డబ్ల్యూఓ చెంచులక్ష్మి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ భవాని పాల్గొన్నారు.

కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ నివాళి : డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని గుంటూరు లోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఛైర్మన్ యం.హనుమంతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యం.కళాధర్, షకీలాబేగం తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం పరితపించిన గొప్ప నాయకుడు గజ్జీవన్‌రాం అని కొనియాడారు.

డిఇఒ నివాళి..: బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ పూలమాల వేసి నివాళి అర్పించారు. వివిధ శాఖల్లో 40 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన సేవలను డిఇఒ కొనియాడారు. కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి బలిరామ్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వెంకటరెడ్డి, ఉర్దూ డిఐ ఖాసిం, ఎంఇఒలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఏడుకొండలు, ఎన్‌ఓసి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో..: స్థానిక చుట్టుగుంటలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు అన్నవరపు నాగేశ్వరరావు, మల్లె ఈశ్వరరావు, కె.హనుమంతరావు, డి.శ్రీనివాస్, సూరిబాబు, రాజు తదితరు లు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్, తదితరులు

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కెఎస్ లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకుల నివాళి

బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో

కన్న స్కూల్‌లో

కన్న స్కూల్‌లో : స్థానిక రైలు పేటలోని కన్న ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో మాజీ ఉపప్రధాని జగ్జీవన్ రాం జయంతి వేడు కలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్న మాస్టారు జగ్జీవన్‌రాం జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీమ్ భారత్ ఆధ్వర్యంలో..: స్థానిక అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి సభ నిర్వహించారు. బీమ్ భారత్ జిల్లా నాయకులు దొడ్డ నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాగళ్ల ప్రకాష్ ప్రసంగించారు.కార్యక్రమంలో బీమ్ భారత్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు అంకం శ్యామ్, మేళం తామస్, కోటేశ్వరమ్మ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.



డిఇఒ నివాళి

భీమ్ భారత్ ఆధ్వర్యంలో..

నగరంలో 95.42 శాతం పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో 95.42 శాతం సామాజిక పించన్ల పంపిణీ పూర్తి అయినట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వికలాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దనే సచివాలయ కార్యదర్శులు పింఛన్లు పంపిణీ చేశారని తెలిపారు.

జెడ్పీ డిప్యూటీ సిఇఒ మోహన్‌ను విధుల నుండి తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

సాధారణ ఎన్నికల నియమావళి ప్రకారం జెడ్పీ డిప్యూటీ సిఇఒ జెల్ది మోహన్‌రావును వెంటనే విధుల నుండి తొలగించాలని మహాజన సోషలిస్ట్ పార్టీ గుంటూరు అర్బన్ అధికార ప్రతినిధి మందా ప్రేమానందం ఒక ప్రకటనలో కోరారు. జెడ్పీ డిప్యూటీ సిఇఒగా ఉన్న మోహనరావు గుంటూరు జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, ఆయన జిల్లా వాసి అయినందున సాధారణ ఎన్నికల నియమావళి ప్రకారం బదిలీ చేయాల్సి ఉండగా ఎందుకు బదిలీ చేయలేదని ప్రశ్నించారు. అంతేకాకుండా ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా ఎన్నికల విధులు నిర్వహిస్తూ, ఏకపక్షంగా రాజకీయ పార్టీలకు అనుకూలంగా పనిచేస్తున్నారన్నారు. అలాగే అందరూ పనిచేయాలని కిందిస్థాయి సిబ్బందిని కూడా బహిరంగంగానే ఆదేశాలు ఇస్తున్నారని, తన మాట వినని ఉద్యోగుల్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. కావున జెడ్పీ మోహన్‌రావును వెంటనే విధుల నుండి తొలగించాలని ఎన్నికల కమిషన్‌ను, ఉన్నతాధికారుల్ని కోరారు.

కంట్రోలు రూంను పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు కార్యాలయంలో వున్న పోలీస్ కంట్రోల్ రూమ్, ఐటీ కోర్ విభాగాలను జిల్లా ఎస్‌పి తుషార్ దూడి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కంట్రోల్ రూమ్ విభాగం లో పనిచేస్తున్న పోలీస్ అధికారులు సిబ్బందికి సంబంధించి డ్యూటీలు, అలాగే సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి తుషార్ సిబ్బందితో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలను దష్టిలో ఉంచుకొని ప్రతిఒక్కరి కష్టపడి పనిచేయాలని, కంట్రోల్ రూం నెంబర్ వచ్చే డయల్ 100 కాల్స్ కు వెంటనే,, స్పందించి సంబంధిత పోలీస్ అధికారులు తెలియజేయాలని సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కోరారు. ఈస్ట్ అడిషనల్ ఎస్‌పి నిచికేట్ షెల్కి. అడ్మిన్ అడిషనల్ ఎస్‌పి జి వి రమణమూర్తి ,సిఐ శివ ప్రసాద్ ,ఐటీ కోర్ సిఐ మౌలా షరీఫ్ , స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకట్రావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.